# ధర్మహుండీ

పెనుమాక నాగేశ్వర్రావు

రోజులాగే స్కూటర్ మీద ఆఫీసుకు బయలుదేరేను. దాదాపు సెంటర్ చేరబోతువ్నాను. కొంతమంది పిల్లలు రోడ్డుమీద హడావిడి చేస్తువ్నారు. ట్రాఫిక్ కొంచెం ఎక్కువగా వువ్నట్లని పించింది.

సైకిళ్ళు, రిక్షాలు, ఇతర వాహనాలవ్నింటిని ఆపుతూ చుట్టూ మూగుతున్నారు వాళ్ళు. కొందరి చేతుల్లో డబ్బాలు కూడా వున్నయ్యి వాటిని గలగల చప్పుడు చేస్తూ అందరి దగరకు వస్తున్నారు విషయం ఏమిటో అర్థం కాలేదు.



నా స్కూటర్ వాళ్ళను సమీపించేసరికి తెలిసింది వాళ్ళంతా 'తుఫాను బాధితులకోసం చందాలు' పోగుచేస్తున్నారని. 'తుఫాను బాధితులకు విరాళాలు ఇచ్చి సహాయపడండి.' 'తుఫాను బాధితుల సహాయార్థం' అని రాసిన కాగితాలు వాళ్ళ చేతుల్లోని డబ్బాలపై అంటించి వున్నయ్యి.ఓ రెండు రూపాయలు ఆ డబ్బాలో వేసి వెళ్ళిపోయాను.

ఆఫీసునుంచి తిరిగి వస్తుంటే ఉదయం చూసినదృశ్యం యథాతథంగా కనిపించింది.

'పాపం వాళ్ళంతా కష్టపడి చందాలు ప్రోగుచేస్తున్నారు. అసలు ఈ డబ్బంతా ఆ తుఫాను బాధితులకు చేరుతుందా వీళ్ళ పిచ్చిగాని' మనసులోనే అనుకున్నాను.

రాత్రి భోజనం చేస్తూ ఏవేవో కబుర్ల మధ్య వుదయం విరాళాల విషయం శ్రీమతితో అన్నాను.

" మీకీమధ్య దానధర్మాలు ఎక్కువైపోతున్నాయి. రెండు రూపాయలు ఖర్చయినందుకు కాదుగాని అసలు ఆ డబ్బంతా తుఫాను బాధితులకు చేరుతుందా? వారం రోజులున్నించి వాళ్ళు ఇదే పనిగా చందాలు వసూలు చేస్తున్నారు. ఇంకెప్పుడూ ఇవ్వకండి" అన్నది చిరుకోపంగా.

"అవి ఎవరికి చేరినా పాపం కుర్రవాళ్లంతాకలిసి చాలా కష్టపడుతున్నారు,వాళ్లని చూసి ఇచ్చాను అంతే" అన్నాను.

"ఎందుకు పడరు పాపం కష్టం!" అన్నది నిష్ఠూరంగా. అర్థం కానట్లుచూశాను ఆమె వంక.

"కష్టం ఏమిటండీ-వాళ్ళ రవి లేడూ.... జానకమ్మగారి పెద్దబ్బాయి. రోజుకు పది రూపాయలు తెస్తున్నాట్ట ఇంటికి— ఇట్లా పోగుచేసి!" నాకు దగ్గరగా చేరి రహస్యంగా చెప్పిందామె.

నాకు నమ్మకం కలగలేదు.

"నీకెలా తెలుస్" ఆమె కళ్ళల్లోకి చూస్తూ అడిగాను.

"ఎవరో చెబితే నేను నమ్మేదాన్ని కాదు. వాళ్ళ తమ్ముడు లేడూ చిన్నవాడు. వాడే చెప్పాడు. ఇలాంటివి చెప్పకూడదని ఏం తెలుసు పాపం వాడికి!"

"అందరూ అలా ఎందుకుంటారులే సుశీలా" అన్నాను.

"అందరూ అలా వుంటారని కాదు నేనన్నేది. వీరిలో యిలాంటి వారు కూడా వుంటారంటున్నాను" అంటూ వంట ఇల్లు సర్లు.

కునే పనిలోపడి ఆ ప్రసక్తి ఆపేసింది.

భోజనం పూర్తిచేసి గదిలోకి వెళ్ళి పడుకున్నాను.

"రేపు శనివారం. ఆంజనేయస్వామికి ఆకుపూజ చేయించాలి. మర్చిపోయారా?" నేను మాట్లాడలేదు.

"రేపు గుడికి వెళ్ళాలి. మరి మీకు టైం పుంటుందా?" మళ్ళీ ఆమే కదిపింది విషయం.

"ఊఁ" అన్నాను నిర్లిప్తంగా. విరాళాల గురించే ఆలోచిస్తూ నిద్రపోయాను.

ఉదయాన్నే నేను, మా ఆవిడ గుడికి వెళ్ళాం. మహాభక్తులకు, సామాన్య భక్తులకు కూడా ముందు దేవుని విగ్రహం కనిపిస్తుందేమో తెలీదు కాని. నాకు మాత్రం గుడిలో ప్రవేశించగానే మొట్టమొదట 'ధర్మహుండీ' అని పెద్ద అక్షరాలు వ్రాసి వున్న పాత్ర కనిపించింది. ఆ తర్వాత దేవుడి విగ్రహం కనపడింది.

"పదేళ్ళ క్రితం మనం యిద్దరం ప్రేమించుకున్నాం గుర్తుందా?" అప్పుడే తారసపడ్డ ప్రేమారావుని అడిగింది పాత ప్రియురాలు.



"అయితే మనం ఇద్దరం పెళ్ళిచేసుకున్నామా? లేదా?" అనుమానంగా అడిగాడు మతిమరుపు ప్రేమారావ్.

—ఆర్. రామచంద్రరావు, పెద్దేవం

●

ఒక మంత్రిగారు ఉపన్యసిస్తున్నారు. "ప్రజలంతా ఒకే త్రాటిమీద నడవాలి ........"

"తాడు తెగిపోతుందేమో" ఒక శ్రోత తన అనుమానాన్ని వ్యక్తం చేశాడు.

—ఎ. కిరణ్ కుమార్, అనాతవరం

ఆకుపూజ వగైరాలన్నీ పూర్తయినయ్యి. ఎంత వద్దనుకున్నా శ్రీమతి తృప్తికోసం. ఆమె బలవంతం చెయ్యటంతో ఓ ఐదు కాగితం ఆ హుండీలో వేయక తప్పలేదు నాకు.

ఇల్లు చేరుకునేసరికి ఆఫీసుకు టైం అయింది. హడావిడిగా తయారవుతున్నాను నేను.

"ఈ రోజైనా మా అన్నయ్యకు ఫోను చెయ్యండి మర్చిపోకుండా" వంటింట్లో నుంచి పెద్దగా చెప్పింది.

ఆ మాట వినంగానే నాలుక్కరుచుకున్నాను. అందుక్కారణం లేకపోలేదు. నిన్న ఆవిడ అన్నయ్య తన ఫోను నెంబరు చెప్పినపుడు వేరే కాగితం ఏదీలేక ఐదు రూపాయల కాగితంమీద వేసుకున్నాను. ఆ నోటే ఇందాక గుడిలో హుండీలో వేశాను. ఆ విషయమే ఆవిడతో చెప్పాను. నా మతిమరుపు సంగతి బాగా తెలిసిన శ్రీమతి దీర్ఘంగా నిట్టూర్చింది.

మామూలుగా ఆఫీసుకు వెళ్ళాను. "తిరుమలేశుని హుండీలో అజ్ఞాత భక్తుని ముడుపు రెండు లక్షలు"— ఆఫీసు టైంలో సగంపైగా పేపరు చదవటానికే పుపయోగించుకునే మా కొలీగ్ పరమేశ్వర్ అనౌన్స్ చేసినట్లుగా చదివాడు దినపత్రిక చూస్తూ.

ఆ విషయంపై కాసేపు వాదనలు. జోకులు. విమర్శలు.

సాయంత్రం మార్కెట్టుకు వెళ్ళి కూరలు తీసుకొని ఇంటికి బయలుదేరేము.

దారిలో ఓ పెద్ద టెంటు. లైట్లు. హడావిడి. టెంటు ముందు "మెదడువాపు వ్యాధి రాకుండా ఉచితవైద్య సదుపాయం" అని బోర్డులు వ్రేలాడదీసి వున్నాయి. టెంటు అంతా జనంతో నిండిపోయింది. లోపల నలుగురు వ్యక్తులు మాత్రం పేర్లు వ్రాసు


కొన్ని ఒంటి నొప్పులు సతాయిస్తాయి ...



సతాయించే ఒంటి నొప్పులను
జిందా బామ్‌తో వదిలించుకోండి




జిందా బామ్
మీ ఒంటి నొప్పులు, బెణుకులు, వాపులు
అన్నిటిని నివారించేది, ఎదురులేనిది.



మాతన యవ్వనం పొందండి ! సంతానవంతులు కండి !



చర్మ వ్యాధుల నుండి విముక్తులు కండి !

దురభ్యాసముల వలన కలిగిన నరముల బలహీనత, దాంపత్య సుఖము లేకపోవుట, సంతానము లేకపోవుట, ఉబ్బసము, మేహ మచ్చలు మొ॥ సమస్త దీర్ఘవ్యాధులకు అద్భుత ఆయుర్వేద చికిత్స పొస్టుద్వారా చికిత్స కలదు.

క్యాంపులు:— ప్రతి ఆదివారం "భీమవరం" షణ్ముఖ లాడ్జిలో ఉదయం 9 గం॥ నుండి సాయంత్రం 6-30 గం॥ వరకు.

ప్రతినెల 1 మరియు 16 తేదీలలో "రాజమండ్రి" హోటల్ అప్సరలో మధ్యాహ్నం 12 గం॥ నుండి రాత్రి 9 గం॥వరకు.

డాక్టరు. డి. మార్కండేయులు, ఆయుర్వేదభిషక్
పార్కురోడ్, గుడివాడ—521 301. ఫోన్ : 622 హాస్పటల్, 540 నివాసం.

# కీర్తిశేషుడైన కవి

కీర్తిశేషుడైన కవి
కాల మహాసాగర తీరాన
కాస్సేపు పచార్లు చేసి
గులక రాయొకటి
గిరవాటేసి
తిరిగి వెళ్ళిపోయాడు.

లోకమనే కుక్కపిల్లి
తోకూపుకుంటూ వచ్చి
గులకరాయిని చూసి
కొరకేందుకు ప్రయత్నించింది:

ఇటువంటి రాయి అది
ఇదివరకు చూళ్ళేదు.

కవి వదిలిపోయిన రాయి
కుక్కపిల్లని బాధిస్తోంది.
ఊడ పెరికిన కన్నుగుడ్డులా
అన్ని దిక్కులా పరికిస్తోంది.
తను లేకపోయినా
తనకేసే చూస్తోంది రాయి.

ఆకాశానికీ అరచేతికీ మధ్య
ఆకారం తాల్చిన రాయి
గుండ్రంగా దొర్లుతూ సముద్రపు
గోళ్ళనించి తప్పించుకుంటుంది.
గుండ్రంగా విత్తనంలా పాతుకుని
మృత్యువుపై పచ్చటిబాకు దూస్తుంది.

—ఇస్మాయిల్

కుని పొట్లాలు అందిస్తున్నారు జనానికి. నేను ఒక పొట్లం తీసుకుని వెనక్కు తిరుగుతుండగా పక్కన పెద్దపాత్ర కనిపించింది. "హుండీ" అని పెద్ద పెద్ద అక్షరాలు! "మెదడువాపువ్యాధి నుంచి పిల్లలను కాపాడండి. విరాళాలు ఇవ్వండి" ఇది డబ్బామీద వ్రాసివున్న స్లోగను. ఓ ఐదుకాగితం దాంట్లో వేసి ఇంటికి బయలుదేరాను.

"పాల మనిషికి డబ్బులివ్వాలి. మీ దగ్గర వుంటే ఈయండి" అన్నది శ్రీమతి.

"పొద్దున మీరు ఇచ్చివెళ్ళిన డబ్బులు ఎవరో శ్రీరామనవమి అని చందా కోసం వస్తే ఇచ్చాను. ఇంక నా దగ్గర చిల్లర కాగితం లేదు" మళ్ళీ ఆమే చెప్పింది నా చూపుకు సమాధానంగా!

"నా దగ్గరా చిల్లర లేదు. ఓ ఐదు రూపాయలుంటే ఇందాక (మెదడువాపు వ్యాధికి వైద్యసదుపాయంకోసం....వగైరా వివరాలన్నీ చెప్పి) వాళ్ళకిచ్చాను" అని చెప్పాను. జేబులోవున్న ఇరవై రూపాయల కాగితం పాలుతెచ్చే కుర్రాడికి ఇచ్చి చిల్లర తెచ్చి ఇవ్వమని పంపాను.

"ఇక మీరీ చందా లివ్వటం మానుకోరన్నమాట" కొంచెం కోపంగానే అన్నట్లనిపించింది నాకు.

"నువ్వు మాత్రం వూరికే వుంటున్నావా" అన్నాను వ్యంగ్యంగా.

"దేవుడి కార్యానికని యివ్వటమూ. ఎవరో శిబిరాల్లో కూర్చున్న వాళ్లకి యివ్వటమూ ఒకటేనేంటి?!" నిష్టూరంగా అన్నదావిడ.

"అన్నీ ధర్మహుండీలే" అన్నాను నవ్వుతూ. పాలుతెచ్చేకుర్రాడుచిల్లర ఇచ్చి వెళ్ళాడు. కాగితాలు బాగున్నయ్యా లేదాఅని చూస్తున్నాను. ఒక క్షణం నా మెదడుకు మంచి పని తగిలింది. అందుక్కారణం లేకపోలేదు. వెంటనే శ్రీమతిని దగ్గరికి పిల్చి అతను ఇచ్చివెళ్ళిన మూడు ఐదు కాగితాల్లో ఒకటి ఆమె చేతికిచ్చాను. వాళ్ళ అన్నయ్య ఫోనునెంబరు మళ్ళీతెలుసుకోగలిగినందుకు సంతోషపడిందామె. ఆ కాగితం హుండీ లోనించి బయటికెలా వచ్చిందని ఆలోచిస్తున్నాను. అదేవిషయం ఆమెను అడిగాను. బదులుగా పెదవులు విరిచింది నిరాసక్తంగా.

గర్వంగా నవ్వి ఆమె వంక చూశాను. ఇంతలో బయట ఏదో గోల వినపడి బయటకు వెళ్ళాం. అప్పటికే కొట్లాట అయిపోయిందట. కారణం మరేదోకాదు, తుఫాను బాధితుల సహాయనిధి పంపకాల విషయంలో వచ్చిన తగాదా చిలికిందట.

ఈ వార్త విని నావంక అదోరకంగా చూసి నవ్వింది శ్రీమతి.

మౌనంగా నడిచాను లోపలికి.

"నాకో వందరూపాయలు కావాలి" గారాబంగా అడిగింది శ్రీమతి.

"వంద రూపాయలా" ఉలిక్కిపడ్డాను నేను "ఎందుకో" అన్నాను.

"నాకు కావాలి ఇవ్వరా" ముద్దుగా అన్నదామె. ధర్మహుండీ లన్నిటికన్నా ధర్మమైన హుండీ ఇదేనని ఓ వంద కాగితం ధర్మపత్ని చేతిలో పెట్టాను. ఉదయాన్నే కొన్న చీరె చూడమని నా చేతిలో పెట్టింది!

# ప్రవీణా భాగ్యరాజ్ మృతి



ప్రముఖ తమిళ చలనచిత్ర నటుడు. దర్శకుడు. నిర్మాత. రచయిత కె. భాగ్యరాజ్ భార్య. నటి అయిన ప్రవీణా భాగ్యరాజ్ సెప్టెంబర్ 5 ఉదయం 10-30 గంటలకు మద్రాసులోని విజయా ఆస్పత్రిలో కామెర్ల వ్యాధివల్ల మృతి చెందారు.

ఆమెను ఆగస్టు30వతేదీ రాత్రి గుంటూరు నుంచి మద్రాసుకు అస్వస్థత కారణంగా తరలించారు. అప్పటినుంచి ఆమె కోమాలోనే వున్నారు! కామెర్ల వ్యాధి సంప్రాప్తమైనట్టు సకాలంలో గుర్తించక పోవడం వల్ల వ్యాధి ముదిరిపోయి మృతికి దారితీసినట్లు తెలుస్తోంది.

గుంటూరుకు చెందిన ప్రవీణా భాగ్యరాజ్ నటిగా చిత్రరంగంలో ప్రవేశించారు. శ్రీమతి ప్రవీణ భాగ్యరాజ్ దాదాపు 25 తెలుగు. తమిళ సినిమాలలో నటించారు. మొదట ప్రవీణ భాగ్యరాజ్‌కు ట్యూటర్‌గా పని చేశారు. ఆ తర్వాత వారిరువురి మధ్య ప్రేమ వృద్ధి చెందడంతో 1980లో వివాహనంతరం ప్రవీణ భాగ్యరాజ్ సినిమాలలో నటించడం మానివేశారు.

భర్త భాగ్యరాజ్ నటించి దర్శకత్వం వహించిన డార్లింగ్....డార్లింగ్" చిత్రాన్ని ఆమె తెలుగులో నిర్మించారు.